గోలకొండపత్రిక

౧౦౭౭౦

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No N 45 — హైదారాబాదు—దక్కన్. — REGISTERED No M 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర ఆశ్వయుజ శు॥ ౧౨ శనివారము (౮ అక్టోబరు ౧౯౨౭) { సంచిక ౮౨

మేయోకన్య వ్రాసిన భారత మాత గ్రంథము

మహాకవి రవీంద్రబాబు లేఖ

పాశ్చాత్య ఖండములలో శత్రువులను గూర్చి యట్టి కల్లలను విపులముగా ప్రకటించుచుండు విషయము మాకు బాగుగా అనుభవమునకు వచ్చినదే యున్నది. భారత దేశీయులు రాజకీయముగా ప్రతికూలురుగా నున్నారను కారణమున వీరచయితే వ్యక్తులపైనిగూడ నట్టి అసత్యప్రచారములను సాగింప బూనుటచే నాకు చాల వచ్చెరువు జనించినది. రాజకీయముగా అంగ్లేయులకును అమెరికా వారికిని విరోధము కలిగినచో గ్రంథకర్తలగు అంగ్లేయులలో నెరకొందరు అమెరికా వారిని గూర్చి అసత్యములవన్నిటిని గుదిగుచ్చి ప్రకటించుట కెంతమాత్రమును వెనుదీయరు, అమెరికాలో జరుగుచుండు దౌర్జన్యములు ఆత్మహత్యలు మున్నగువానిని గూర్చి అమెరికా దేశపు పత్రికలలో ప్రకటింపబడెడు వార్తలవన్నిటిని చేర్చి అట్టి గ్రంథములలో ప్రమాణవాక్యములుగా ప్రకటించెదరు. కాని చిన్నతనమునందే నాగరికతగల దేశమున క్రైస్తవ సుగుణములను అలవరచుకొనుటకు నీగ్రోలను సజీవముగ చంపుచుండుట నైతికముగ అవశ్యకమేయని కీర్తిశేషుడగు ప్రెసిడెంటు విల్సనుగారుగూడ నిర్ధారణగా తెలిపియున్నారని ఎంత పనికిమాలిన వ్రాయసగాడైనను వ్రాయగలడా? కొన్ని శతాబ్దములనుండి పాశ్చాత్యులు మాయావినులను సజీవముగా దహించుచు కలవాటు పడియుండిరని ముఖ్యముగ మొగలుచక్రవర్తులు గ్రహింపజాలరు. ప్రతికూలురుగా నున్నవారు మున్నగువారి దోషములను సులభముగా నిరూపించుటయే గాక అదోషములను నిరూపించుటకు తగిన ప్రబలాధారములను చూపుటకుగూడ పాశ్చాత్యులు సిద్ధముగా నుందురు. తగిన క్షేత్రములగు గ్రంథములు నైతిక శక్తులకు కావలసినవి. అవి బ్రాహ్మణులు దుర్యాయీ గారి నడివీధిలో యున్నదని నా కోపింప గలుగుదురా? నేనుగూడ బ్రిటిషు ప్రభుత్వ పక్షపాతినైనను నేను మహమ్మదీయుడనుగా పుట్టక హిందువుడనై పుట్టుటవలననే దోరతనమునకును హిందువులకును నాపై నధికముగ గౌరవము కలిగినదని యూమె నాపై నతిసులభముగా నట్టి అసత్యములను ప్రకటింపగలిగినది.

వ్యక్తులు కేవలము సమయములలో పలికిన వాక్యములను పూర్వాపర సందర్భము లేకుండ సమకూర్చినచో విదేశములనుండి భారత దేశమునకు సందర్శనార్థము వచ్చిన వారిచేతులలో నది దారుణ విషనిక్షేపములే యగును. అతినీచములగు పశ్చిమముల కవి నిలయములగును. బ్రిటను దేశముగూడ నిట్టి దారుణ నిందల కతిమాత్రముగానే గురికాగలదు. హిందువులు ఆవుపేడను తిందురని యూమె వ్రాసినది. ఇది పరమ నిక్కమగు నసత్యము. ఆంగ్లేయులు పవిత్రవైద్యమున కొక్కెమును సాధారణముగా వాడుచుందురు కాని వారిని బాగుగా తెలియని వారిలో వారు కొక్కెమును భుజించుచుందురని తెలుపుట యెంత అవమానకరమో హిందువులు పేడను తిందురనుటగూడ నంతే అవమానకరమే యగును. హిందువులలో ఆచారములు విచ్చిన్నమైనపుడు ప్రాయశ్చిత్తరూపముగా పంచగవ్యమును మిశ్రీకరించి త్రాగెదరు. అందు గోమూత్రము ఆవుపేడ ఆవు నెయ్యి, ఆవుపాలు, ఆవు పెరుగు వీనివన్నిటిని కలిపెదరు. ఇది ఎవరో ఎప్పుడో త్రాగవలసి వచ్చును. అంతేగాని అహారపదార్థములలో నొకటిగా ఆవుపేడ నెవ్వరును తినరు. పాశ్చాత్యులు పేరులను (అయిస్టరు) జున్నును (చీజు) తినుచున్నాను వారు బ్రతికియున్న జంతువులను కుళ్లిపోయిన వస్తువులను తిందురని చెప్పినచో హిందువులు చేదరింతురని చెప్పుటకుగూడ న్యాయమేయగును కాని వాచకులకొని వారు పాశ్చాత్యులపై ప్రబల విద్వేషముండినచో గాని యిట్టి వ్రాయుటకు సాహసింతురా? ఇది యుక్తితో గూడిన అసత్యము. అపురూపముగాను కొండాచిత్తముగాను జరుగు అల్ప విషయములను నిత్యమును జరుగునట్టి ప్రధానవిషయములుగా వర్ణించుటకంటె మోసము మరొకటుండునా?

నిజము తెలుసుకొనుటకు గాక లోపములనే గని పెట్టి చెప్పి తప్పిస్తుకొనుటకే అన్యదేశమునకు వచ్చిన విజాతీయులకు కొద్ది లోపములు గూడ దారుణములగు నపరాధములవలెనే కనబడును. అంతరంగికముగా కలుగు పారితుష్య శక్తుని గాని సాంఘిక కట్టుబాటులను సమర్థించిన నిలుపగల శక్తులను గాని వారు గ్రహింపజాలరు. కాని వారిట్టి యల్పవిషయములను పెంచి యిట్టి అసత్య గ్రంథములను ప్రకటింప సాగినచో భారతదేశీయ విమర్శకులగు యువకులు కూడ నీపద్ధతినే అవలంబించుట కెటకించగలరు. పాశ్చాత్యులలోగల లోపములను తెలిసికొనుటకు సాధనముల గ్రంథము లెన్నియో యున్నవి. పాశ్చాత్య లిటులు పరమపవిత్ర భావములతో భారత జాతినంతను పంకిలపరచ్చ మొనరించు మన్నటుల పైని వివరించిన గ్రంథము లోనుండి తీసిన ప్రమాణములతో మా యువకులు గూడ పాశ్చాత్య ఖండములనే పంకిల నిక్షేపములను గావింపగలుగుదురు. ఇట్టి మురికిగోరు చేయువారును చేయని నా అభిప్రాయము కాదు గాని అది యేమాత్రమైనను ఆగోచరములుగా నుండునేమోగాని అంతేగాని ఆ పాడు నాతియే కలుగునట కేవలము దారుణము.

ఈరీతిగా పరస్పరావమానకలాపము తలచూపి విజృంభించినచో విరోధము అధికమగుచు ప్రపంచ శాంతి భంగము కలుగును. పాశ్చాత్యులు నిందారోపణ మొనరింప దలచినచో వారి అతిశయోక్తులను వ్యాపింపచేయుటకు వారి కవకాశము అపరిమితముగా నున్నది. భారతీయులను గొంతు పిసుకుట తప్ప మరే యవకాశమును లేదు. కాని ఇట్టి యవమానములు వ్యక్తముగా ఘూర్ణితము అనుమానించుట వలననే మహావర్తకము కలుగునని నేనుగా చెప్పవలెనా? పాశ్చాత్య దేశములలో గూడ విలాస గృహములు

లోను శిక్షకారి యుద్ధములోను యుపయోగించు విశ్వవ్యాప్తము అగు దుర్న్యయములు జరుగుచుండువను విషయమును మరచి ఇంగ్లీషు తెలుగవి దేశ ద్రిమ్మరు విట్టి గ్రంథము అను వ్రాసి మరియు యుండుట వలన ప్రాగ్దేశము వందంతటను దినదినమును అవమాన మహానలము ప్రజ్వలిత మగుచునే యున్నది. భారతీయులు కేవలము సంగమాశ్రయ లాలసులని యీమె ద్రష్టమగా వ్రాసిన విషయము మాకెవ్వరికిని తెలియని క్రొత్త కల్పనయని చెప్పు ఆంగ్లేయులకును పాశ్చాత్యులు కందరికినిగూడ స్పష్టపరచ దున్నారు. పాశ్చాత్య దేశములగు యూరోపు అమెరికా ఖండములందుగూడ తరుచుగా నిట్టి దుర్నీతిని గూర్చి అకస్మికముగ వార్తలు వెలువడి సంఘమును కలవర పరచుచునే యుండును గాన హిందూ దేశమునందిట్టి దేమాలసైన నుండిన నుండు గాక మును పంకయమున నది లేకలేదని వ్రాయుటకు చేయ సంశయుంచితిని.

ఈదేశసంచారిణి భారతీయులపై నిట్టి నిందలను మోపెను గాన వారు సురక్షితముగా జీవించుటకును వారి భాగ్యభివృద్ధి నొందుటకును బ్రిటిషు సైనికులెంత మాత్రము సహాయము చేయ గూడదని మ్యాస్టోన్యుమ పత్రికా సంపాదకుడు వ్రాసెను. బ్రిటిషువారు కనుల తెరువక పూర్వ మెన్నో వేల శతాబ్దముల మందియే భారతీయులు తమ నాగరకతను విజ్ఞానమును కాపాడుకొన గలుగు చుండిరను విషయము నిత కొరుకదని కలచెదను. ఇటుల జాతిద్వేషమును వ్యాప్తి నొందించుచున్న గ్రంథకర్తల తెగ అంతరించు గాక యని చేయుగూడ కోరదగును గాని మానవప్రభావము కడు విశాలమగుటచే మార్పు కలుగుట కవకాశము కలదని చెప్పదగును. కాన చేయుటల వినాశకరమగు కోరకను కోరజాల కున్నాను. మానవులలో గల లోపములు తొలగుటకు మనో వికసనము కలుగుట సాధనముగాని మానవ సంఘ విధ్వంసనము సాధనము కాజాలదు.

(ఆంధ్ర)

విశేషములు

ఒక లక్ష గడియారములు

అమెరికా సంయుక్త రాష్ట్రములయందు దిబ్రుగు గడియారములు తయారు చేయుచట్టి యొనిమిది కర్మాగారములు గలవు. ఏవియందాక సంవత్సరములో లక్ష గడియారములు సిద్ధమగును. వీని వెల ఆరు కోట్లు అని అంచనా వేయబడినది.

విద్యుచ్ఛక్తి

మారెండు దేశము నందలి రాట్టర్గం పట్టణమున విద్యుచ్ఛక్తి యొక్క పెద్ద ఆగారము గలదు. ఇచట ప్రపంచములోనికన్న హెచ్చు విద్యుచ్ఛక్తి యుపయోగింప బడును.

[illegible] గమనము

పెద్దపులి గంటకు ౨౦ మైళ్లు, గుఱ్ఱము ౩౦ మైళ్లు, కాకి ౫౦ గంటలకు, తరగ ౫౦ మైళ్లు, పరుగెత్తగలవు.

పార్సళ్లు

లండను నగరమునందలి పెద్ద తపాలాఫీసు నందు సంవత్సరమునకు ౨౦ లక్షలు పార్సళ్లు చేయబడును.

డాక్టరు

చీనా దేశమున డాక్టరుల సంఖ్య చాల స్వల్పము. ౧౦ వేల జన సంఖ్యకు ఒక డాక్టరున్నాడు. ఇంగ్లండునందు ౧౫౦౦ మందికి ఒకడు గలడు.

విచిత్ర తటాకము

అమెరికా [illegible] పట్టణమున చిత్రమయిన తటాకము గలదు దానిపైన మనుజులు నడువ గలుగు టయేగాక పండుకొన గలుగుదురు కాని వారు మునిగి పోరు.

స్త్రీల పోలీసు

ఇంగ్లండునందు స్త్రీ పోలీసు గలదు. స్త్రీలు పోలీసు శాఖా పరీక్షయం దుత్తీర్ణులగు చున్నారు.

ప్రపంచమునందు ప్రసిద్ధిబడసిన కట్టడములు

(౧) ఈజిప్టు మినారులు, (౨) ఈజిప్టు జలాశయము, (౩) తాజమహాల్ (౪) బాబ్లన్ (గొప్ప రాతి కట్టడము) (౫) చీనాకోట (౬) ఏఫిల్ టవర్ (౭) మాయజాకోలువ (౮) పోర్టుగల్ వంతెన (౯) ఇటలీనందలి మినారు.

ఆంధ్రసోదరీ సమాజము

దీనరా సమావేశము

శ్రీమతి ముక్తాబాయి నాయక్ గారి అధ్యక్షకోపన్యాసము

ప్రియసోదరీ మణులారా!

నేటి సమావేశమునకు నన్నధ్యక్షురాలినిగా నియమించి కృతజ్ఞతాబద్ధురాలినిగా నొనరించితిరి. నేను నేడు స్త్రీవిద్యను గురించి ముచ్చటించెదను. ఇట్టి ఉపన్యాసములను వ్రాయుటలవాటు లేనందున ఎవరియొంతరముల లోనికి ప్రవేశించెదనేమో యని భీతి గలుగుచున్నది. అయినను నేజెప్పబోవు వాక్యములను సావధానముగా నాలకించి నావలన గలుగు లోపములకు మన్నించెదరు గాక!

స్త్రీ విద్యా సమస్య గడచిన అర్ధశతాబ్దమునకు పూర్వమే పరిష్కరింపబడినది. బాలికలకు విద్యాభ్యాసము గావించవలెనను కోరిక తల్లిదండ్రులయందు సహజముగ గలుగుచున్నది. బాలికల విద్యాభివృద్ధి పైననే రాష్ట్రీయోన్నతి ఆధారపడి యున్నదని నే జెప్ప నక్కరలేదు. భారతభూమిలోని స్త్రీలు వివేకవతులుగను స్వాతంత్ర్యాసక్తి గలవారుగను గాని యెడల భావిసంతతి వారి యభివృద్ధి మృగ్యమగును. గనుక స్త్రీలు సుశిక్షితలగుటయే భావ్యభివృద్ధికి ముఖ్యహేతు వనదగును.

సంఘమునందుత్తమ సంస్కరణములను ప్రవేశపెట్టవలెనన్నచో నవి మొట్టమొదలు గృహిణుల ద్వారానే ప్రారంభింప బడవలెను. ఇంటికి వన్నె దెచ్చువారును, గృహమునకు లక్ష్మీసంభూతులును, నగు మనమే విద్యావిహీనలమై విధికృత్య నిర్వహణ ప్రజ్ఞాశూన్యులమైనచో మన సంతానము మంచి స్థితియందెట్లుండగలదు. విద్యావంతుడగు పురుషునకు విద్యావిహీనయగు స్త్రీ దాంపత్యమెట్లు శోభించును. ఇది యెన్నటికిని శుభదాయకముగా నుండదు. కనక సోదరీమణులారా! మీ బాలికల విద్యాభివృద్ధి యెడ నశ్రద్ధగా నుండకుడు. మననాగరికతకు ప్రస్తుత విద్యావిధానము భంగకరముగా నున్నచో నట్టి పద్ధతిని మానివేయవచ్చును. బాలికల వైజ్ఞానిక, శారీరక, ఆత్మీయ, సౌజన్యాభివృద్ధిని ముఖ్యముగా గమనించుట తల్లుల యొక్క కర్తవ్యమై యున్నది. కళాశాలల యందును, పాఠశాలలయందును జదువు బాలికలు గొందరు అవిధేయలై తల్లిదండ్రులను ధిక్కరించు స్వభావముగలవారై యుండిన ఉదాహరణములు ఎన్నియో మనము చూచుచున్నాము. «విద్యా వినయేన శోభతే» అను నార్యోక్తిని తల్లులు తమపిల్లల హృదయములందు దృఢముగా నాటునట్లు చేయవలెను. బాలికలు ఎట్టి విద్యచే వినయ సంపన్నలై, గృహపాలన సమర్థలై, శిశు సంరక్షణమందు ప్రవీణలై, విద్యావంతులైన భర్త యొక్క కస్తూరి తిలకమును స్వరచిత చిత్రాలంకారములతో శోభాయమానముగా నొనర్పగల్గు కళాప్రవీణలై, సుఖదుఃఖములందు సమభాగినులై, తమకు యుద్ధభూమియందు జిక్కపడునట్టి వీరాంగనలై పతివ్రతా ధర్మముచే ఆర్యుల పూర్వ నాగరికతను రక్షించు సచ్ఛీలలై విలసిల్లగలరో నట్టి విద్యనే వారికి నేర్పవలయును.

ప్రస్తుతము పాఠశాలలలోను, కళాశాలలయందును బాలికలకు నేర్పునట్టి విద్యావిధానము [illegible] శారీరక [illegible] [illegible] మానసిక [illegible] [illegible] [illegible] [illegible] యున్నది. ఎట్టి విద్య బాలికలకు గావలెనో నేను పైన సూచించియే యున్నాను. అయినను మన బాలికల విద్యాభివృద్ధికి సంబంధించిన ఒకటి రెండు మాటలను నివేదించెదను. మన రాష్ట్రమునందు బాలికల విద్యావిషయ ప్రాముఖ్యత గడచిన 20, 22 సంవత్సరములకు పూర్వమే గ్రహింప బడినది. అప్పటినుండి స్త్రీవిద్యాభివృద్ధి ప్రయత్నము లారంభింప బడినవి. [illegible] [illegible] చెప్పినట్లు [illegible] యునలవాటు లేకపోవుట చింతనీయము. ఇదిసర్వజనులకు [illegible] మే. స్త్రీవిద్యనుగూర్చిన వాదవివాదములు జరుపువారు కార్యభారము వహించుటకు వెనుదీయుదురు. 1911 నుండి 1921 వరకు అనగా దశాబ్దమునందు మన హిందూ మహమ్మదీయ బాలికలలోని విద్యాభివృద్ధిని గమనింపుడు. 1911వ సంవత్సరమున 1857 హిందూ బాలికలును, 2767 మహమ్మదీయ బాలికలును చదువుకొనిన వారుండిరి. పది సంవత్సరముల తరువాత వీరిసంఖ్య క్రమముగా 12500, 22000గా మారినది. మన రాష్ట్రములోని హిందువుల సంఖ్య మహమ్మదీయులకంటె ఎనమిదిరెట్లెక్కువగా నున్నను చదువుకొనిన హిందూబాలికల సంఖ్య 6 ను, మహమ్మదీయ బాలికల సంఖ్య 8 చొప్పున నున్నది. హిందువులలో చదువు వచ్చినవారికంటె మహమ్మదీయులలోని అక్షరాస్యుల సంఖ్య 12 వంతు లున్నట్లు ఈ యంకెలు చాటుచున్నవి. ఈలోపమునకు కారకులు తల్లిదండ్రులే గాక వారి కర్తవ్యమునందు వెనుదీయుని పైజెప్పబడిన వారుగూడనై యున్నారు. ఇక ముందైనను మనవారు కార్యశూరులై పని చేయుటయందు లక్ష్యముంచుట వసరము.

సోదరీ మణులారా!

కార్యసాధనమునకు గడంగినను నేమార్గ మవలంబించిన సఫలమనోరథులగుదురో నిశ్చయించవలసి యున్నది. స్త్రీవిద్యాభివృద్ధి కరములగు సాధనములను గురించి విచారించినచో కారకత్వమైనను దోష రాహిత్యముగా గన్పట్టదు. ఇంతేగాక సదుద్దేశము కొను ధృడనిశ్చయము కొను నిరంతర కృషి సలిపినను సిద్ధితో [illegible] నవలంబించినందున మంచి పరిణామమునకు మారుగా చెడ్డపర్యవసానమె గలుగుచున్నది. రెండు తపము [illegible] వరకు అవిశ్రాంతముగా పాటుబడి ఉత్తమ మాతలను సిద్ధపరచు నుద్దేశ్యముతో ప్రొఫెసరు కర్వేగారు భారతీయ స్త్రీ విద్యాపీఠమును స్థాపించిరి. ఈవిద్యాపరిషత్తుయొక్క స్థితిగతులెట్లున్నవో మనము తెలిసికొనవలెను. సుశిక్షితలగు మాతలను సిద్ధపరుచుటకై స్థాపింపబడిన నీవిద్యాపీఠమునందు విద్యనేర్చుకొని సర్టిఫికేట్లుపొందిన బాలికలలో విద్యాభ్యాసకాలము గడచిన తరువాత నైదాగేండ్లవరకవివాహితలుగా నున్నవారి సంఖ్య యెక్కువగా నున్నది. కార్యనిర్వాహకుల యుద్దేశ్యము పవిత్రమైనది గాదని గాని, లేక శిక్షణాపద్ధతి పరిశీలనతో గూడుకొనినది గాదనిగాని చెప్పజాలము. పైజెప్పబడిన పవిత్రోద్దేశము ననుసరించి యోగ్యమైన విధమున బాలికలకు దేశసేవాను రక్తులుగ జేయుటకై శ్రద్ధవహించని కారణమున శిక్షణాక్రమము దోషభూయిష్ఠంబై యున్నది. పాఠశాలలలోని విద్యావిధానమునందు వంటచేయుట, కుట్టుపని, వ్యాధిగ్రస్తుల పరిచర్య (నర్సింగు) మొదలగు పని గొంతవరకు చేర్చబడిన చాలునని గొందరి యభిప్రాయము. ఇదియుక్త విసరికాదు. వక్తృత్వ [illegible] త్యాగము, బుద్ధివికాసము [illegible] మాడు శిక్షణా విధానము యొక్క పవిత్రమైన పునాది [illegible] [illegible] యున్నది. ఏ విద్యవలన [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

సూత్రముతో బాటు ఇతరుల మేలుకొరకు స్వార్థత్యాగము చేయు నుత్సాహమును గలిగించి బుద్ధివికాసమునకై వాఙ్మయము ద్వారా విద్యనేర్పుట శ్రీవిద్యావిధానమునందు ముఖ్యముగా చేర్చవలెను.

ప్రేమ త్యాగతత్త్వములను బాలికల కోమలహృదయములందు శాశ్వతముగా నెలకొల్పుటకు బోధకురాండ్రు గూడ నట్టి యాచరణ గలవారుగా నుండుటవసరము. బోధకురాండ్రు వాత్సల్యత త్యాగము ఈ రెండింటితో బాటు కృతనిశ్చయులై పరిశ్రమ చేయుచున్నచో వారికృషియొక్క పరిణామము ఫలవంతముగ నుండగలదు. శ్రీశిశుశాలకు సేవాసదనమువంటి సంస్థలు అనుదినము బయలుదేరి కొంతకాలము గడచినపిమ్మట శిథిలావస్థ నొంది చిట్టచివర కంతరించుట మనము ఎల్లప్పుడును చూచుచున్నాము. హైదరాబాదుగూడ నిట్టి యాక్షేపణకు లోబడియున్నది. జనసామాన్యము స్త్రీవిద్యయెడ నుదాసీనులయి యుండుటే గాక కార్యనిర్వాహకులు ప్రేమ త్యాగ సూత్రములను తమ బాధ్యతను గ్రహించక పోవుటయు గూడా నిందుకు కారణములైయున్నవి. జనసామాన్యము స్త్రీవిద్యయెడ నుదాసీనులై యున్నమాట నిశ్చయమే. వివేకవర్ధనీ వంటి పాఠశాల యందు జదువు బాలికలసంఖ్యను గమనించినచో విదితమగును. గాని నూతన సంస్కరణములను సాధారణముగా ప్రజలు ఆరంభస్థితియందు అవలంబించుటకు సంసిద్ధులై యుండరు. నాయకులు త్యాగబుద్ధితో నిరంతరము కృషిసలిపి జనులదృష్టినాకర్షించవలసి యుందురు. పూర్వకాలపు మహాత్ముల తపశ్చర్యా పుణ్య విశేషము చేతను మనయదృష్టవశమునను జనసామాన్యమునకు స్త్రీవిద్యయెడగల వ్యతిరేకాభిప్రాయము మారి నిదివరకున్న నిరాశ అంతరించి ఆశాతరంగములుప్పొంగుచున్నవి. ఇట్టి సమయమున స్త్రీవిద్యాభిలాషులును, పై జెప్పబడిన గుణసంపన్నులును నగు సోదర సోదరీమణులు కార్యాసక్తులై ముందంజవైచినచో సఫలమనోరథులగుటయందాంతయు సందియము లేదు. రమారమి మూడు లక్షల జనపరిగణనగల యీపట్టణమునందు పదిమందియైనను పైనజెప్పబడిన విధమున బని చేసినచో అచిరకాలముననే ఆశ్చర్యకరమగు ప్రతిఫలము సంపాదించ గలుగుదురు.

భారత దేశములోని జనులు హృదయపూర్వకముగను స్వార్థత్యాగముతోను సేవజేయువారి యెడల ప్రసన్నులుగా కుండనుండునట్టి కఠోరమైన పాషాణతుల్యములగు హృదయములు గలవారు గారు. తమ బాలికలను సుశిక్షితురాండ్రనుగా నొనర్చి ఆపత్సముద్రము వంటి సంసార సాగరమును ఆనందమయమగు నందనవనముగా మార్చుటకెవరు గోరరు? నందనవనములో విలసిల్లుపుష్పలతాదులవలె తమబాలికలు గృహిణులై శ్వశురమందిర వాతావరణమును సద్గుణశీల పవిత్రపరిమళములతో సుగంధితముగ నొనర్చి ప్రతి వ్యక్తియొక్క హృదయమునందు తమ కీర్తి గౌరవములను ప్రతిబింబితమగునట్లు చేసిన సువార్తను చెవుల పండువుగా నెప్పుడు విందుమాయని యువ్విళ్ళూరుచుండని తల్లిదండ్రులెవరుందురు? పోషకులయొక్కయు, బోధకురాండ్రయొక్కయు సాంగత్యమువలనను, శిక్షణవలనను ఇట్టి సద్గుణము లలవడునో అట్టి వారియెడ జనులకనాదరణ, అవిశ్వాసము కలుగునని సీతలంపు దురూహ్యముగా నున్నది. బోధకురాండ్ర విషయమును నిక విరమించి ఇతర సోదరీమణులకు కొన్ని సూచనలను చేయుట అసందర్భముగా నుండదని తలంచెద.

సోదరీమణులారా!

పరమేశ్వరుడు కన్యారూపమున నిధి రత్నమును అత్యంత విశ్వాసముతో మన స్వాధీనము చేసియున్నాడు. సంరక్షకులుగనున్న వ్యక్తిస్థాపకులును దీనిని కాపాడి సర్వతో ముఖాభివృద్ధికై కృషిసలుపుట మన పరమపవిత్ర కర్తవ్యమై యున్నది. పుత్రుడు గూడ పరమేశ్వరునిచే ప్రసాదింపబడిన పారితోషికమైనను ఇతర ఆస్తివలె అతడు మన స్వామ్యముగా పరిగణింపబడును గాని కన్యవిషయమట్టిది గాదు. ఇయ్యది కేవలము భద్రపరచ నిమిత్తమియ్యబడిన సొత్తు వంటిది. తన స్వంత ఆస్తియొక్క సద్వినియోగము దుర్వినియోగముయొక్క పుణ్యపాప ఫలితము కేవలము కుటుంబమునకే చెందును. కాని కన్యవిషయమంతటి సమష్టినొందునది గాదు. గనుక సంపూర్ణమైన జాగ్రత్తతో కన్యను సంరక్షించుట పాలించుట ప్రథమ కర్తవ్యమైయున్నది. అజ్ఞానదశలో బాలికలకు వివాహమొనర్చి వారివిద్యాభ్యాసమునకును భావోన్నతికి భంగము గావించి వారి సంసార సుఖమును నశింప చేయకూడదు. అతిబాల్యవివాహ నిరసనము సర్వసామాన్యమైపోయినది. గనుక దానిని తిరిగిచర్చించుట చర్విత చర్వణమగును. పాఠశాలలలో పుస్తకరూపమున జ్ఞానప్రదానము గావించుటయే ముఖ్యకర్తవ్యమని తలంచరాదు. అనేక విద్యా పీఠములయందు బిరుదులనుబొందిన విదుషీమణులకు బదులుగా పరమేశ్వరునిచే మన స్వాధీనము చేయబడిన కన్యలను తగిన నాయకులు లేనందున పతితావస్థయందున్న మన సమాజమును పునరుద్ధరించుటకును, మన సంసారమునేడి యెడారిని సుందరమైన ఉద్యానవనముగా మార్చుటకును, పూర్వౌన్నత్యమును గోలుపోయి హీనస్థితి యందున్న మాతృదేశము నుద్ధరించి తొల్లింటి వైభవము నగలిగించుటకు పురుషులతో బాటు స్వార్థత్యాగముతో మనోవాక్కాయ కర్మములతో కృషి సలుపుటకును వలయు సురక్షితురాండ్రును, కృతనిశ్చయులును, ప్రేమ స్వభావముగల శీలవంతురాండ్రునునైన సత్తమ గృహిణులనుగా సిద్ధపరుచుట తమ విధియని తల్లిదండ్రులు గ్రహించవలెను. బోధకురాండ్ర విషయమునను, ఇతర సోదరీమణులను గురించియును నింతవరకు చెప్పుచుండుటచే చిన్న బాలికల విషయము నేను విస్మరించితినని వారు నాపై నలిగి యుందురేమో! కాని నేను నేడు మాట్లాడ బూనుకొనినది వారిని గురించియే. గనుక నిక నా విషయమునకు వచ్చెదను.

ప్రియబాలికలారా! మీవిషయమున తల్లుల హృదయములలో నెన్ని కోరికలున్నవో మీరాదశకు వచ్చువరకు గ్రహించజాలరు. అహోరాత్రములు మీరెట్లు వృద్ధికి వచ్చెదరనియు, మీరెట్లు శుభమగుననియు, మంచిసంబంధ మెట్లు కుదురునాయనియు, వేలు చూపించునట్టి వర్తనము లేకుండ నెట్లుందురాయనియు, పుట్టిన యింటికి కీర్తిసాధించు గౌరవమును మీరెట్లు గడించెదరాయనియు, మీతల్లులు మీయందే తదేక ధ్యానము గలవారై యుందురు. ఇతరులు మీవిషయమును ప్రశంసించుటను విని మీతల్లుల హృదయము లానందాబ్ధి నోలలాడు సంగతి మీకనుభవము గలుగువంతవరకూహింపజాలరు. మీకొరకు కన్ని విధముల కష్టములు సహించి, మీక్షేమమునే సదా విచారించుచు, ఎట్టి [illegible] స్థితి యందైనను ఒకప్రాట [illegible] మీ కన్ని విధముల సౌఖ్యములను చేకూర్చు చుండుటయే ప్రతి తల్లి తన కర్తవ్యముగా భావించుచుండును. ఇంతటి పవిత్రమగు నిరంతర కృషియొక్క ప్రతిఫలము

గా విరాజిల్లు చున్న [illegible] సర్వ [illegible] శ్రీ [illegible] లు దీర్ఘాయుష్మతులై శ్రీదేవ్యనుగ్రహ మగుదురు. పాఠశాలలలో విద్య నేర్చు కాలమునందే శరీరారోగ్యమును సద్వర్తనమును ఏమరి యుండకుడు. ఇంతకంటె నెక్కువ నేనేమి చెప్పగలను. బోధకుల యొక్కయు, తల్లిదండ్రుల యొక్కయు, ఆజ్ఞలను పాలించి సుశిక్షితులై [illegible] బంధుమిత్రవర్గము నానందింపజేసి పుట్టిన యింటికిని మెట్టిన యింటికిని కీర్తి నొసగూర్చి దేశ కల్యాణమునకు కారకురాండ్రగుడు! తథాస్తు.

కాలాతీతమైనది కాన ప్రియసోదరీమణులారా! నేచెప్పిన మాటలను మీరు శాంతచిత్తులై నాలకించినందుకు నేను మీకందరకు ఋణస్థురాలనై యున్నానని విన్నవించి మీతో సెలవు గైకొనుచున్నాను.

ఓం తత్సత్

ఆదాయ వ్యయ పట్టిక

(మొవాజినా)

౧౩౩౯ ఫసలీ జమాబందు (మొవాజినా) ఆర్థిక శాఖా మంత్రులగు నవాబు హైదరు నవాజ్ జంగ్ బహదురు ప్రకటించిరి. ఈ సంవత్సరము ఆదాయము [illegible] లక్షలు, వ్యయము [illegible] లక్షలు ఉండును. ఇతర నిధులకు నిలువయుంచు మొత్తము పోగా [illegible] లక్షలు నిలువ యుండునని అంచనా వేయబడినది. [illegible] లక్షలు వివిధ శాఖలకు అప్పుగ నొసంగ బడెను. [illegible] లక్షలు [illegible], డిల్లీశాఖ భవనము, అభివృద్ధి శాఖకు, విద్య, మొదలగువాని కొఱకు నిర్ణయింప బడినవి. [illegible] లక్షలున్నర నిజాము సాగరు మొదలగు ప్రాజెక్టులు పూర్తి చేయుటకును, [illegible] లక్షలు ఖాజీపేట బెజవాడ రైల్వే పూర్తి చేయుటకును, పర్బని పూర్ణ లైను, వికారాబాద్ బీదరు లైను వేయుటకును, అంగీకరింపబడినవి. ప్రతి పంట అభివృద్ధి పరచుటకు ఒకకోటి రూప్యములు జారీ చేయుటకు అంచనా వేయబడినది. ఈ సంవత్సరము నగదు నిలువ [illegible] లక్షలతో ప్రారంభమై [illegible] లక్షల [illegible] తో ముగియును.

సంవత్సరాంతమున రిజర్వుఫండు [illegible] కోట్ల [illegible] లక్షల [illegible] యుండునని నమ్మబడు చున్నది. ఇందు నుండి నగదు మొత్తము [illegible] సంవత్సరమున [illegible] కాగలదు. [illegible] లక్షల పైన రూప్యముల [illegible] వలన లాభము [illegible] కోట్లకు [illegible] నిధుల యందు [illegible] కోట్ల [illegible] లక్షల పైన నిలువ యుండునని అంచనా వేయ బడినది. రైల్వే [illegible] కూడ లాభము పొందునని [illegible] లక్షల రూపాయల [illegible] ప్రకటించ బడినది.

[illegible]

వివిధ విషయములు

ఆంధ్రవిశ్వ విద్యాలయము

అక్టోబరు ౧ తేది బెజవాడయందు జరిగిన [illegible] సెనేటు కమిటీవారు ఆంధ్రవిశ్వ విద్యాలయము కార్యస్థానమును బెజవాడనుండి అనంతపురమునకు మార్చుట కై నిర్ణయించిరి.

మైసూరు రాష్ట్రీయ సహకారసభ

గతసం మైసూరు రాష్ట్రీయ సహకార సభను ప్రారంభించుచు యువరాజాగారు సహకారము వలన ప్రజలకు ఆర్థిక సాంఘిక నైతికాభివృద్ధి కలుగునని యు, [illegible] కృత్యము చేయుటయే జరుగవలెనని వాక్రుచ్చిరి. మైసూరు నందీ యుద్యమము ప్రారంభింపబడి [illegible] సంవత్సరములు గడచినవి. ఇప్పుడు ౧౬౩౦ సంఘములును, ౧౦౧౧౦౦ సభ్యులును, వాటాల మొత్తము [illegible] రెండున్నర లక్షలును, గలవు.

కాంగ్రెసు వలంటీరులకు నగదు రేట్లు

దక్షిణ ఇండియా రైల్వే కంపెనీవారు కాంగ్రెసువారివద్ద వలంటీరులకు చాల ఛట్టములనరి నగదు రైల్వే చార్జి తీసికొనుటకు సమ్మతించిరి.

రాయలుకొనిమ్మను

[illegible] విచారణ సంఘము ౧౯౨౮ [illegible] లోపున రాదని ప్రత్యేకము పత్రిక అందరు విలేఖరి దెలుపు చున్నారు.

కోలఘట్ట సమావేశము

అఖిలకోట్ల కోలఘట్ట సమావేశము బొంబాయిలో డిసెంబరు ౧౧ తేది జరుగును. భారతదేశ ప్రధాన ఘట్టములకై ప్రాయికమగు ప్రదర్శన ప్రారంభోత్సవము జరగెదరు.

అదిపూడి సోమనాథరావుగారు

వీరికి అకస్మాత్తుగా పక్షవాతము సంభవించెను. వీరి పాండిత్యమంతయు లోక సాగరమున మునిగి పోయెను. [illegible] చెప్పు [illegible] కలిగినది. మరల [illegible] రాలేదని యందరు భయపడు చున్నారు. మరల నీ రోగము వారికి సంభవింపకుండుగాక. ఇంకను చాల కాలము వీరు సంఘ భాషాసేవలను జేయునట్లు పరమేశ్వరుడు అనుగ్రహించుగాక!

(ఒకమిత్రుడు)

కాలమాననివేదిక

అక్టోబరు ౧ తేది వరకును హైదరాబాదు రాష్ట్రము నందు వర్షము కురిసినది. మొత్తముపై సగటున [illegible] అంగుళములు. ఈ వర్షము అన్నిచోట్ల [illegible] [illegible] వాడపోయినట్లు [illegible] [illegible] [illegible] [illegible]

ప్రకటన

ఇందుమూలముగా సమస్తజనులకు తెలియజేయునది ఏమనగా మహబూబునగరు జిల్లా [illegible] కందుకూరు గ్రామ కాపురస్థురాలైన బాడి అక్కమ్మ యొక్క దత్తపుత్రుడను బాడి వెంకటరంగారెడ్డి నేను జనకతల్లిని మరియు పరిపోషించు చున్నాను. సదరు అక్కమ్మ రంగారెడ్డికి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] జిల్లా [illegible] వరంగల్ లో [illegible] రంగారెడ్డి పేర పట్టాయున్న భూములను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మొత్తం భూమి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మొత్తం భూముల పట్టా సదరు రంగారెడ్డి పేరనే యున్నది. సదరు అక్కమ్మ వ్రాసి రిజస్టరు చేయించి యిచ్చిన [illegible] [illegible] ప్రకారం సదరు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ౩౦ సంవత్సరముల [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మొదలగువారు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రంగారెడ్డి పేర పట్టాయున్న యే భూమి [illegible] [illegible] [illegible] [illegible] మరియు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యుండవలెను.

[illegible]

దస్తు బాడి వెంకటరామరెడ్డి

రత్నగిరి

దక్షిణాంధ్ర దేశమునుండి వెలువడుచుండు అత్యుత్తమమాస పత్రిక.

ప్రతినెలయు వెలువడుచుండు యీ పత్రిక సాహిత్య, చారిత్రిక, వ్యావహారిక, విద్యావిషయిక వ్యాసములును, కథలు, నవలలు, పద్యములు మొదలైనవి ఆంధ్రభాషాభివృద్ధికిని, దేశాభివృద్ధికిని, అవసరమగు విషయములు ప్రతిమాసమును ప్రకటింపబడును. ఆంధ్ర, కర్ణాటక, [illegible] రాష్ట్రములందలి [illegible] [illegible] [illegible] చర్చింపబడును.

సంవత్సర చందా రు ౩-౦-౦

అర సం॥ చందా రు ౧-[illegible]

[illegible] సంపాదకుడు

[illegible]

[illegible] (జిల్లా)

గోలకొండ పత్రిక
ప్రథమ సంవత్సరము [illegible]
[illegible] వారము

మన శాస్త్రాభివృద్ధి

ఆర్థిక శాఖా మంత్రిగారగు నవాబు హైదరు నవాజు జంగ్ బహాదురు ప్రకటించిన ౧౩౩౭ ఫసలీ ఆదాయ వ్యయ పట్టిక చాల యుత్సాహకరముగ నున్నది. ఈ సంవత్సరము [illegible] అభివృద్ధికొరకు, [illegible] విద్యాభివృద్ధికొరకు [illegible] మొత్తము [illegible] నిలువ యుండునని అంచనా వేయబడినది. మన రాష్ట్రీయము [illegible] ఆర్థిక పరిస్థితులు [illegible] తగిన మొత్తము [illegible] నిలువ [illegible] మన ఆర్థిక శాఖామంత్రిగారు [illegible] ప్రశంసనీయులు.

[illegible] మొత్తము [illegible] సం॥ [illegible] అంచనా వేయబడినది. ఈ మొత్తమునుండి సగము ౧౦ వెల సంవత్సరములకు రైల్వేలకు [illegible] బడును. అప్పుడు రైల్వేకంపెనీ మన ప్రభుత్వము వారి స్వాధీనమున ఉండును. ఇంతియు కాక [illegible] రైల్వేపని పూర్తి చేయుటకును, కొన్ని [illegible] చేయుటకును తగిన మొత్తము నిర్ణయింప బడినది. రైల్వే [illegible] [illegible] నిర్ణయింపబడినవి. ఇప్పుడు [illegible] ప్రాజెక్టులన్నియు పూర్తి [illegible].

బడ్జెటునందు [illegible] శాఖలకు [illegible] మొత్తము ప్రత్యేకింపబడును. కాని శాఖాధికారులు దాని నుపయోగించక నిలువయుంచెదరు. దీనివలన ఆయా శాఖలయందు జరుగవలసిన అభివృద్ధి కార్యక్రమములు కలుగకున్నవి. ప్రభుత్వము వారిచే వ్యయపరచుటకై [illegible] బడిన మొత్తము [illegible] ఉపయోగింపబడలేదు [illegible]. ఈ [illegible] [illegible] అధికారులు [illegible] [illegible] [illegible] మంత్రిగారు సూచించుచు

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

బ్రిటిషు ఇండియాలో ధనలోపముచే ప్రజా వాంఛితములు నెరవేర కున్నవి. మన రాష్ట్రీయమున ప్రతి సంవత్సరము నిలువ యున్నను శాస్త్రాభివృద్ధికరములగు [illegible] కార్యములు చేయబడుటలేదు. ఈ సంవత్సరము [illegible] [illegible] [illegible] మొత్తము నిర్ణయింపబడిన మాట సత్యమే కాని విద్యాభివృద్ధియందును, ఇతర ప్రజా సౌకర్యములకొరకును మొత్తమ్ము [illegible] తక్కువగానే యున్నది. ఉస్మానియా విశ్వవిద్యాలయము రాష్ట్రీయమునందు విద్యాభివృద్ధికి మార్గము చూపినది. ఎందరో పట్టభద్రులు [illegible] [illegible]. అయినను విద్యావిధానము పాశ్చాత్య పద్ధతిపైనుండుటచే విద్యాధికులలో నిరుద్యోగము వ్యాపించుచున్నది. ఈ నిరుద్యోగము పోవుటకు పరిశ్రమలు, వాణిజ్యము వ్యవసాయము మున్నగు కళాశాలలు స్థాపించుట యుక్తము. దీనివలన విద్యార్థులు స్వతంత్రముగ జీవయాత్ర గడుపుటకు మార్గమేర్పడును. ఉద్యోగములకై పెనుగులాట తగ్గిపోవును.

[illegible] యుత్సాహకరముగ నున్నపుడు పన్నుల భారము తగ్గించుట కూడ యుక్తము. బ్రిటిషు ఇండియాలో [illegible] [illegible] [illegible] కూడ [illegible] [illegible] కమిషను అభిప్రాయమునుండి రెండవారాలు చేయబడినవి. ఇటీవల కొన్ని కమిషనులు [illegible] నవి. ఆదాయమునందు లోటుతీసినపుడు ఈ కమిషను [illegible] తగ్గించిన బాగుగనుండును. దేశీయ పరిశ్రమలు వృద్ధిపొందుటకై వాని పైన గల సుంకము తొలగించుట ప్రోత్సాహకరముగ నుండును. ఇంతవరకు [illegible] సంఘము వారికోరికపై దేశీయ కాగితముపై సుంకము [illegible] లేదు. ఇదే విధముగ రాష్ట్రీయమునందు ఒక ప్రదేశమునుండి వేరొక ప్రదేశమునకు ఎగుమతి చేయబడు దేశీయ వస్త్రములు, ఇతర సామానులపైనను సుంకము తగ్గించుట [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]

[illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]

నిజాం సత్యాగ్రహము
దౌర్జన్యములు
[illegible] వ్యాఖ్యానము

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]"

[illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]"

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] (Terrorism and False ...). [illegible] [illegible] [illegible]

స్థానిక వృత్తాంతములు

మహారాజా బహాదురు

సర్ కృష్ణప్రసాదు బహాదురు యెలమకుచ్చల్లి నల్ వీధమునుండి తిరిగివచ్చిరి. దసరాకోజా అధికారులకు విందొసగిరి.

ధాన్యములపై పన్ను

౧౩౩౩ ఫ॥లో కొన్ని ధాన్యములపై కరుణగిరి సుంకము కొన్నాళ్ళకొరకు మాఫీచేయబడియుండెను. ఇప్పుడు దానిపై మరల ఆదేనిభముగ సుంకము గైకొనుటకు నిజాంప్రభువుగా రాజ్ఞాపించిరి.

విరాళము

మహోన్నత వహించిన శ్రీనిజాం ప్రభువుగారు నాగపూరు వందలి మసీదునకు పది వేల రూపాయి లొసగిరి.

ఉస్మానియా జనరలు ఆసుపత్రి

పై ఆసుపత్రికి ౧౨౬ సర్పులను, ౧౧౦ శుశ్రూషకులను వారును అంగీకరింప బడెం.

"ప్లేగుకు భయపడకుడు"

దక్కను మానవ సేవాసమితి వారి ప్రోత్సాహముచే ఆయుర్వేద శాస్త్రమునం దత్యంతానుభవశాలురును ప్రజాహితైషులునైన కోటారం విఠోబగారు వ్యాధి పీడితుల కుచితముగా నిచ్చుటకై ప్లేగు మందును సిద్ధపఱచి యున్నారు. సికింద్రాబాదులోను ముఖ్య వీధులన్నిటిలోను యచ్చటచ్చట నిలువయుంచి వ్యాధిసోకిన వారి కెల్లరకును యందజేయు ప్రయత్నముల జేయుచున్నారు. ఔషధము సిద్ధముగా నున్నది. గడ్డలకు పోలాము సిద్ధముగా నున్నది. అచ్చటచ్చట కొందరు రోగులకు ఔషధమును వాడుటకై యిచ్చియున్నారు. కర పత్రములు నగరా ముద్రణలో నున్నవి త్వరలో వెలువడును. మానవ సేవా తత్పరులెల్లరును యీ యౌషధమును ప్లేగువ్యాధి పీడితుల కెల్లరకును సులభముగా నందజేయు సహాయ పని చేయుచున్నారము.

బచ్చు గురుమూర్తి గారి కట్టెల మండిలో గుమాస్తాగా నున్న రాములు అనువారు ప్లేగుచే మరణించగా సుమారు యిరువదినాలుగు ఘంటల వరకును యాకళేబరము యింటిలోనే పడియుండెను. తర్వాత మానవ సేవా సంఘమువారి ప్రోత్సాహముచే కొందరు యుత్సాహమును కలిగినవారై యా కళేబరమును దహన సంస్కారమునకై గొనిపోయిరి. ఆ యింటిలోని యా కళేబరము పైనను బట్టలును మానవ సేవాసమితి పక్షమున నొక ఫినేల్ డబ్బాయును చాపుకు పోయినవారి యుపయోగార్థమై కొంత యూకళిష్టా అయియున్న ఆ యింటివారికి నొసగబడెను.

గుజరాతీ వరదల సహాయనిధి

గుజరాతు వరదల సహాయనిధికి దక్కన్ మానవ సేవాసమితి వారి పక్షమున సమర్థ్య ననూలు చేయబడిన దానములు.

1. మ. రా. శ్రీ. యమాండ్లు కుమారస్వామి శ్రేష్ఠిగారు ౫౧, రూ. ౦
2. ,, శ్రీనివాసరావు జమీందారు ,, ౩౦-౦-౦

౮౧-౦-౦

వెంటనే యీ మొత్తము మహారాజావారి సేవలో పంపబడెను.

ప్లేగు

ప్లేగు వ్యాధి నాటనుండి సమయమునుండి ప్రతిజ్ఞ చేసి యొక సత్యాగ్రహి దాన శీలుని రాయ బహదూర్ లక్ష్మీనారాయణుగారిచే పంపబడు సంవత్సరము లలో నుండు మూడు వేల బాలురకు మిఠాయి భోజనముల పెట్టించి తృప్తి జేయుచున్నారు. కొందరు బుద్ధిమంతులు యింటింటికి తిరిగి భిక్షమెత్తి బాలమ్మ లకు మైసమ్మలకు మొదలగు దేవతలకు గొర్రెపోతుల కోడిపుంజుల బలి యిచ్చుచున్నారు. పాపము వారెన్ని ప్రయత్నములు చేసినను ప్లేగు వృద్ధి యగుచునే యున్నది. ఎందరు సత్యాగ్రహులైనను ఎందరు మైసమ్మలైనను ఎందరు బాలమ్మలైనను యిట్టి ప్లేగమ్మను జయించ జాలకున్నారు.

విద్యామహాసభ ప్రచారము

౨వ ఆబాన్ నాటి మహాసభవారు చేసిన తీర్మానము ననుసరించిన ఏర్పడిన కమిటీవారు, గత గురువారము ౩౦-౧-౩౯౹ నాడు ఉదయమున దేశభక్త వామన నాయకు గారి గృహమున గౌలిగూడెములో సమావేశమై రావ్రోవ్ విద్యా మహాసభ (ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సు) వారి ఆలోచనముకై కొన్ని తీర్మానముల చిత్తును సిద్ధము చేసిరి. ఆతీర్మానములు ఆనాడే సాయంత్రము ౫ గంటలవరకు మహాసభా కార్యదర్శి యగు మౌల్వీ సయ్యద్ ఖుర్షీదల్లి సాహెబ్ గారి సన్నిధికి, కమిటీ కార్యదర్శి వలన పంపబడినవి. చిత్తు తీర్మానములు ఈ క్రింద పొందు పరుపబడినవి. తీర్మానముల మూలము ఉర్దూభాషలో నున్నది. కాన్ఫరెన్సువారు తీర్మానముల నంపువారు ౨౦ ఆబాన్ మాసము తుదవరకు పంపవలయునని విధించినందున తొందరగా ఆప్రకారమే చేయబడినది. దేశీయులందరు ఈ తీర్మానముల ప్రాముఖ్యతను ఆలోచించు తమ అభిప్రాయములను మహాసభా కార్యదర్శికి (సెక్రెటరి, ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సు, కట్టెలమండి, మాల్గుజారిఎద్ద హైదరాబాదు) తెలిపి, ఈ తీర్మానములను కాన్ఫరెన్సునందు తప్పక ప్రవేశ పెట్టవలయునని కోరుట ఉచితము.

విద్యా మహాసభలో ప్రతినిధిగా ప్రవేశింప గోరువారు రుసుము కొలు కార్యదర్శి గారి పేరగాని ఈ క్రింది చిరునామాకు నా పేరగాని, పంప ప్రార్థన, విద్యార్థిమాములగు వారుఎక్కువమంది చేరినగాని, సభ జయప్రదముగా నిర్వహింప బడజాలదు. కనుక ఆంధ్రజిల్లాల వారును, మహారాష్ట్ర కర్ణాటక జిల్లాలవారును పలువురు ప్రతినిధులుగా జేరి ఈ మహా కార్యమును ప్రోత్సహించుట ధర్మము. ఈ సంవత్సరము కాన్ఫరెన్సు నందు కొంత నూతనోత్సాహము ప్రదర్శింపను నాయకులగు మున్నది విద్యా మహాసభ హిందూ, మహమ్మదీయ క్రైస్తవాది సర్వమతస్థులకు నిజాంరాష్ట్ర వాసులకును సమిష్టి ఉపన్యాస వేదిక నేర్పరచి యున్నది. ప్రభుత్వము వారి తోడ్పాటు కూడ విశేషముగా నున్నది. కనుక ఎట్టి సంశయములతోను పనిలేక, దేశీయులు వందల కొలది దీనిలో జేరి తోడ్పడుట దేశాభివృద్ధి కెంతయు సహకార కాగలదు.

ఈ మహాసభ జరుగులోపల మన విద్యాసమస్యలను గూర్చి అప్పుడప్పుడు వివేక వర్ధినియందు బహిరంగ సభలు జరుప బడుచుండును. నగర వాసులు యిట్టి యవకాశము పోగొట్టు కొనకుందురు గాక.

ప్లేగు వ్యాధి	బి. శ్రీనివాసరావుశర్మ
హైదరాబాదు	బి. ఏ.
దక్కన్	కార్యస్థుడు
౧౩-౧-౩౯	కమిటీ కార్యదర్శి

విద్యామహాసభ గూర్చి బహిరంగసభ

గత ౧౩౩౯ ౨ ఆబాన్ ౧౩౩౯ఫ (మంగళవారము నాడు సాయంకాలము ౯ గంటలవేళ వివేక వర్ధనీ హాలులో, హైదరాబాదు సంఘ సంస్కార సమాజము పక్షమున బహిరంగసభ సమావేశ పరుప బడెను. రాయవిశ్వేశ్వర నాథుగారు (బి. ఏ. ఎల్. ఎల్. బి.) అధ్యక్షత వహించిరి. పండిత కేశవరావు గారు, మా. హనుమంతరావుగారు, రామచంద్ర నాయకు బారిష్టరు గారు, దేశభక్త వామన నాయకు గారును రావ్రోవ్ విద్యా మహాసభను జయప్రదముగా చేయుట అవసరమనియు దేశీయులందరీ మహాసభలో పాల్గొని మన విద్యాసమస్యలను పరిష్కరింప వలయుననియు ఉపన్యసించిరి. ఈ క్రింది రెండు తీర్మానములు అంగీకరింప బడియెను. వీనిని విద్యామహాసభ కార్యదర్శిగారికి పంపుటకు కార్యదర్శియగు శ్రీనివాస శర్మ బారిష్టరుగారి కధికార మియ్యబడినది.

తీర్మానము ౧ రావ్రోవ్ విద్యామహాసభ ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సు) ను దేశీయులందరు సహాయము చేసి జయప్రదముగా జరుపవలయునని ఈ సభవారు తీర్మానించుచున్నారు, ఈ విషయమున యత్నములు సల్పుటకు ఈ క్రింది సభాసదులతో నొక యుపసంఘము నేర్పరచుచున్నారు.

1. రాయవిశ్వేశ్వర నాథుగారు
2. దేశభక్త వామన నాయకుగారు
3. రామచంద్ర నాయకుగారు
4. పాండురంగ జోషిగారు
5. శ్రీనివాస శర్మగారు
6. మౌల్వీ సిరాజుల్ హసన్ తిర్మిజీగారు
7. మా. హనుమంతరావుగారు
8. కాశీనాథరావు వైద్యగారు

తీర్మానము ౨ విద్యామహాసభ దీపావళి సెలవులలో జరిగినచో పండుగ దినములగుట చేత అనేకులకు అనానుకూలముగ నుండును. కనుక తారీఖులు మార్చుటకు మహాసభా కార్యదర్శిగారిని సభవారు కోరుచున్నారు. సుమారు ౧౦ గంటలకు సభ సమాప్తమైనది.

దసరా ఉత్సవము

దశరా ఉత్సవ కమిటీవారు ఎప్పటివలెనే ఈ సంవత్సరమునను గత బుధ, గురువారము (నవమి దశమి) లలో విశేష వర్ధని యందు గొప్ప సభలు సమావేశ పరచిరి. మొదటి దినమున సాయంత్రము ౭ గంటనుండి రాత్రి ౯ గంటలవరకు నగరములోని వివిధ ప్రాంతము లందలి అఖాడాలు (వ్యాయామ శాలలు) నుండి "వ్యాయామ కర్ణ్యకసరత్ కాయములు" వచ్చి తమ బల ప్రావీణ్యమును ప్రదర్శించిరి. ఈ ప్రదర్శనలు పౌరాణిక సంబంధమైనవి. పలువురు ఈ ప్రదర్శనము లను చూచి పొంగిపోయిరి. హిందూ దేశము నిస్తేజము కాదని నిరూపించిరి. ఆనాటి సభకు వర్తక శిఖామణులగు శ్రీయుత సమానిరాం హరిరాంగారు అధ్యక్షత వహించిరి. వేయికంటె నెక్కువ మంది వచ్చియుండిరి.

రెండవ దినమున, శ్రీమాన్ దివాన్ బహాదరు అరవముదు అయ్యంగారు గారి అధ్యక్షతతో విశేష వర్ధనియందు సభ సమావేశ మయ్యెను. శమీపూజ జరుప బడినది. ఆర్య సమాజము మున్నగు పలు సంఘముల వారు నగరము నుండియు ఇతర ప్రాంతములనుండియు విచ్చేసిరి. పదునేను వందల మంది వచ్చియుండిరి. దసవన్నము. భజనలును, వీర రసపూర్ణములగు పాటలును గంభీరముగా చదువ బడినవి.

రామచంద్ర నాయకుగారు విజయ దశమి యొక్క ప్రాముఖ్యతను గూర్చి అనర్గళ వాగ్ధాటితో ఉపన్యసించిరి. అధ్యక్షుల యుపన్యాసమును, సంస్కార దొరు (?) ప్రేరకమై హిందూ నాగరకత యోగ్యతను ప్రశంసించునదై మిక్కిలి హృదయంగమముగ నుండెను. వామన నాయకుగారు అధ్యక్షుని ప్రశంసించి సభ ముగించిరి వెంటనే సభా సమలంకరణము బ్యాండు మున్నగు వాద్యములతోడి యూరేగింపుతో మళ్లీ ధర్మాసు [illegible] లోని జేసి [illegible]మునకు వెడలిరి వాలంటీయర్లు రెండు ప్రక్కలను లాఠీ కర్రలతో కూడి నేర్పరిచి ఉత్సవము క్రమముగ సాగునట్లు ఏర్పాటులు చేసిరి. హిందువులలోని వివిధ శాఖల వారును ఏక కార్యమున సమానోత్సాహముతో విజయ దశమియందు పాల్గొని జయప్రదముగ నీకార్యమును నిర్వర్తించిరి

హైదరాబాదు న్యాయవాదుల మహాసభ

ఈ మహాసభయొక్క మూడవ సమావేశము యూరోజు (?) ౩ గంటలకు ఖానూను కమిటీ భవనము లో శ్రీ పండిత కేశవ రావుగారి యధ్యక్షత క్రింద యారంభమైనది. భవనమంతయు చక్కగా యలంకరింప బడినది. సభకు సుమారు ౧౫౦ ప్రతినిధులు వివిధ జిల్లాలనుండి వచ్చియున్నారు. సభయందు ప్రతినిధులు, ఆహ్వాన సంఘ సభ్యులు తప్ప ప్రేక్షకులు పాల్గొనుటకు వీలులేదు. నవాబు అమీర్ జంగు బహద్దురు, హైకోర్టు జడ్జీలు, జాఫర్ జంగు కొత్వాలు బహద్దురు మొదలగు ప్రముఖులు సభయందు పాల్గొనిరి.

ప్రథమమున ఆహ్వాన సంఘాధ్యక్షులగు మౌల్వీ సయ్యదు అక్బర్ ఖాన్ వకీలు హైకోర్టు గారు తమ స్వాగతోపన్యాసము జదివిరి. మహమ్మదు అస్గరు అన్సారి బారిస్టరుగారు సభకు శ్రీ పండిత కేశవ రావుగారిని యధ్యక్షులుగా నుండుటకు ప్రార్థించి వారి గుణగణములను ప్రతినిధులకు విశద పరచిరి. శ్రీ రామచంద్ర నాయకుగారును, మహమ్మదలీ ఫాజిల్ వకీలుగారు బలపరచుచు శ్రీ రావుగారి పీఠము నలంకరించుటకు ప్రార్థించిరి. శ్రీ పంజతన్ హుసేన్ గారి యుపపాదనము మరింత బలపరచిరి. అంతట కరతాళ ధ్వనుల మధ్యన శ్రీ పండిత కేశవ రావుగారు అధ్యక్ష పీఠ మలంకరించి తమ ఆరంభోపన్యాసమున గంట కాలమువరకు వివిధ విషయములను గురించి ముచ్చటించిరి. ఉపన్యాసానంతరము ప్రభుభక్తి [illegible] ఏకగ్రీవముగా యంగీకరింపబడి శ్రీ ప్రభువుగారికి [illegible] తీర్మానింప బడినది. సభ సుమారు ౩ గంటలకు ముగిసినది. ప్రతినిధులలో విషయ నిర్ణయక సభ సభ్యులు ఎన్నిక జేయబడిరి. మధ్యాహ్నము ౧౪౦ (?) గంట విషయనిర్ణయక సభ సమావేశమగును. రెండవ మహాసభ రేపు సాయంకాలము ౫ గంటలకును రేపు ఉదయము, సాయంత్రము సమావేశమగును. నేటి సాయంకాలము సభయందు కార్యదర్శిగారి సంఘ నివేదికయు, మరికొన్ని ముఖ్య తీర్మానములను జరుగును. కార్యదర్శిగారు శ్రీ మహారాజా సర్ కృష్ణప్రసాదు బహద్దురుగారు రాజాలనుని [illegible], మహాసభ జయము పొందవలెనని కోరుచున్నానని వ్రాసిన లేఖ చదివిరి. అటుపిమ్మట ఆహ్వాన సంఘ పక్షమున ప్రముఖులను పుష్ప మాలాలంకృతులం జేసిరి.

విద్యామహాసభవారు ఏర్పడిన కమిటీవారు సూచించిన

చిత్తు తీర్మానములు

(౧) ౧౩౩౯ ఫసలి ఖాన్గి పాఠశాలల విషయములో ప్రభుత్వము వారు చేసిన నియమములు విద్యావ్యాప్తికి అటంకములు కనుక వాని రద్దుచేయ వలెను (౨) ప్రారంభ విద్యను రాజ్యములోని కొన్ని ముఖ్య ప్రదేశములలో నిర్బంధముగా చేయుట ఆరంభించ వలెను (౩) ప్రారంభ విద్య బాల బాలికల మాతృ భాషలో మాత్రమే నేర్పవలెను (౪) సెకండరీ (మాధ్యమిక) విద్యలో బాలుర మాతృ భాష ద్వారానే వివిధ విషయములు నేర్ప వలయును, రెండవ భాష మరేదైన నేర్పవచ్చును. (౫) ఉస్మానియా విశ్వ విద్యాలయము వంటి మత విద్య బాలురందరకు నిర్బంధముగా నేర్ప వలయును. (౬) కళాశాలలందు సైనిక విద్య ప్రారంభింప వలయును. (౭) మత దృష్టితో వ్రాసిన గ్రంథములను పరిశీలించు పద్ధతిని [illegible] వలెను (౮) జాగీర్లలోను సర్ఫ్ ఖాసు ఇలాకాలోను ఉండిన జనులలో విద్యావ్యాప్తికి ఖాల్సా గ్రామములలో గల సౌకర్యములను సమకూర్ప వలయును. (౯) తెలుగు, మహారాష్ట్రము, కన్నడము అను దేశ భాషలందు వాఙ్మయాభివృద్ధి యగునట్లు ప్రభుత్వమువారు ఏర్పాటులుచేయుట అవసరము (౧౦) కొన్నియేండ్ల క్రితమునుండి ఇదివరకు ఎవరెవరికి విద్యార్థి వేతనములు ఎంతెంత ఏయే విషయములలో నియ్యబడినవో వారి పేర్లు మున్నగు వివరములతో ప్రకటించ వలయును. ముందు ప్రతి వత్సరము అవత్సర విషయమైన యంకములను ప్రకటించుచుండ వలయును (౧౧) ఉస్మానియా విశ్వ విద్యాలయము కాలేజిలోని దేశభాషా ధ్యాపకులకు అసిస్టెంటు ప్రొఫెసరులనుగాక ప్రొఫెసరుల నేర్పరచ వలయును. (౧౨) జిల్లాలలో స్థాపింప బడిన ఉస్మానియా కాలేజీలలో ప్రాంతికమగు దేశభాషయు సంస్కృతమును నేర్పు ఏర్పాటులు చేయ వలయును. (౧౩) హైదరాబాదు ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సు యొక్క దస్తూరుల్ అమల్ (నియమావళి) లో మార్పు అవసరము కనుక ఈ యంశమును ఆలోచించుటకును సిద్ధము చేయుటకొరకు ఉపసంఘమును ఏర్పరుప వలయును

(ఇ) శ్రీనివాసరావు శర్మ
కార్యదర్శి

ఆంధ్ర సోదరీ సమాజ దసరా సమావేశము

నిన్న పగలు ౧ గంటనుండి ఈ సమావేశము శ్రీకృష్ణ దేవరాయల భాషానిలయము నందు సమావేశ మయ్యెను. విఖ్యాతులగు దేశభక్త వామన నాయకు గారి సతీరత్నము శ్రీమతి మాణిక్యాబాయమ్మ గారు అధ్యక్షత వహించిరి. మహారాష్ట్ర ఆంధ్ర సోదరీమణులందరును చేరి [illegible] సభ నలంకరించి యుండిరి. సోదరీమణులు ప్రార్థనా గీతములను పాడి కార్య మారంభించిరి. అధ్యక్షురాలి [illegible] అధ్యక్షోపన్యాసమును [illegible] చదివిరి. అధ్యక్షోపన్యాసము యొక్క [illegible] శ్రీమతి [illegible] గారు చదివి [illegible] ఉపన్యాసము [illegible] హృదయంగమమై, మనోహరముగ నుండెను. శ్రీమతి [illegible]కమ్మ గారు, సావిత్రమ్మ గారు మున్నగు సోదరీమణులు ఈ సమావేశము విషయమున పాల్గొనిరి. ఇట్టి కార్యమును జయప్రదముగ నెరవేర్చిన కార్యదర్శిని శ్రీమతి పండిత [illegible]మ్మ గారు వందనము ప్రకటించిరి

రాజకీయ ప్రపంచదర్శిక

[illegible]

… (Cauca sians) … [illegible]

[illegible]

(భారతి)



హాస్యలత

ప్రేక్షకుడు.—ఈ [illegible] ఎవరు?

చప్రాసీ.—అయ్యా! [illegible]

ఒక నేరస్థుడు [illegible]

ఒక [illegible]

[illegible]

దొంగ.—[illegible]

[illegible]

దొంగ.—[illegible]

గ్రామ సమాచారములు

భోగము మేళములతో కూడిన యుత్సవములు"

ఇటీవలనే గోల్కొండ భజన సంఘమువారు భగవత్కార్యములలో సహితము హిందూమతమునకే కళంకమును తెచ్చుచున్న భోగము మేళముల నుప యోగించుచున్నారని గోల్కొండలో ప్రకటింపబడి యుండెను. అట్లు జరిగియు యిూరోజుకూడ గణప త్యుత్సవములలో భోగము మేళమును యిచ్చటి భజన సంఘమువారు తిరిగి రప్పించినవారని యొక స్నేహితుడు యిుత్తరములో తెలుపగా యిూచి యిూ భజనసం ఘమువారి నాస్తికత్వమునకును, దురాచార మైనను తమకు పూర్వాచారముగా తోచినదానిని విడువజాల దను మూఢవిశ్వాసమునకును, మిక్కిలి చింతిల్లుచు న్నారము. ఈ విషయముగా భగవత్కార్యములలో భోగము మేళముల నుపయోగించుచూ వున్నను తీవ్రఖం డన జరిగిన తర్వాత కూడ, నది తప్పుపనియని గ్రహిం చిన పిమ్మటకూడ, యిుదానిని విరమించజాలక పోయి నచో మిక్కిలి లజ్జాకరము

(ఒకరు)

శ్రీ దేశోద్ధారక ఆంధ్రభాషా నిలయము

కుక్కునూరు (నైజాం)

ద్వితీయవార్షికోత్సవము మరల యాగిపోవుట

ఈ వార్షికోత్సవము జరుపబడునని ప్రకటించి నట్లే యిూ యాశ్వయుజశుద్ధ ౧, ౩ (27 28 9 27) లందు సభాధ్యక్షులుగ నెన్నుకొనబడి యాహ్వానింప బడిన బ్రహ్మశ్రీ శతావధాని వేలూరి శివరామశాస్త్రి గారు కారణమునచో రాజాలకపోవుటచే అపుడేయు వలసి వచ్చినందుకు చెంతయు విచారించుచున్నార ము. అన్నివిధముల ప్రయత్నములు జరుపబడినవి దూర ప్రదేశములవారి కాహ్వానము లంపబడెను. శ్రీ శాస్త్రి గారిని స్టీమరుపై నిలుపు తీసికొనివచ్చుటకై అశ్వారా వుపేట ప్రముఖులగు రాజమండ్రి వెడలి వారిరాక కై సాయంకాలము వరకు నిరీక్షించిరి. ఇచ్చట ప్రము ఖులుకొందరు వారి కెదురుకొనుటకై కూనవరం వెళ్ళి రి. శ్రీశాస్త్రిగారు వ్రాసినప్రకారం ౨౬వ తేదీ స్టీమరు దొరకుగాని ౨౮వ తేదీ స్టీమరుదొరకుగాని రాజమండ్రికి రానట్లు తెలియుచున్నను. వీరి రాకకై నిలుచుటకై ప్రతిస్టీమరువద్దను ఇచ్చటి ప్రముఖులు వె ళ్ళిరి కాని ఉపయోగము లేకపోయెను. సకాలమునకు దయ చేయలేకపోవుటయేగాక వారినుంచి జవాబుకూడ రాకపోయెను. ఈ నిలయ మాహాత్మ్యమును వినుచు దూరప్రదేశములనుండి కొందరు ప్రముఖులరు దెంచిరి. శ్రీశాస్త్రిగారిరాక యెంతయో యుత్సాహ ము జనింపజేసెను. కాని వారు రాకపోవుటగాంచి పల్లెను నిరుత్సాహులైరి. వీరిని సన్మానించుట కితర ప్రదేశములవారు ఏందరో వేచియుండిరి. సర్వప్రయ త్నము లొనరింపబడెను కాని ఎల్లరి కోరికా భంగము వొందెను. వీరేయా ప్రబలకారణ మెందుంటచేతనో

శాస్త్రిగారి విర్తమునందున కాజాలకపోయినందుకు అత్యుత్సాహముగ జరుపవలసిన ఉత్సవము వాయిదా వేయబడెను. తదుపరి కార్యనిర్వాహక సంఘ సభ్యులు త్వరలో సమావేశమై అందరు వార్షి కోత్సవము ఈ కార్తీక శు|| ౯, ౧౦ (38—39 10—27) లందు శ్రీ శాస్త్రిగారి యొక్క ధ్యక్షతక్రింద గావలెనని, వారు రాజాలరని తెల్పినచో మరియొకరి యాధ్యక్ష్యమున గాని జరుపుటకు తీర్మానింపబడెను. ఈసారియైనను శ్రీ శాస్త్రిగారు తప్పక విచ్చేసి యిుత్సవమును అలంకరించిన ఉత్సాహానందమును విచారమును పోగొట్టి యిూ సం స్థాభివృద్ధికి తోడ్పడుదురుగాక!

కా వెం రా అ వా శర్మ
కార్యదర్శి

మెదకు

(స్వకీయవిలేఖరి)

సుభిక్ష పరిస్థితి

వార్తాపత్రికల ద్వారా కొన్ని యిుప్రగణాలయందు బదనికట్టు చేసినా (గ్రింద) అనే మాట వినియే ప్రాంతముల యందు గాలిమాన క్షితుల విచేదితేము అన్యోన్య మువు పాటించుండియు గాలార్లుముల ప స్యోపయోగముల యిన వర్షములు ప్రారంభమయి నారము దినములు గురిసి, విలిచిన నాటకములకో దా వానాటి వలన గస్సించి పండినపస్యములు వానదెబ్బ నిష్ఫలములగుచేమో యని చిక్కు మొగముల తో ప్రాణము అరచేతనుంచికొని, నిరీక్షించుచుండెడి కర్షకుల మొగములు వికసితములయినవి కష్టజీవుల మొఱవిని సకాలమున నుచితముగా వర్షించిన మేఘు నియెుక్క సౌజన్య మనుసరణీయముగదా?

ఒకదెబ్బకు రెండుపండ్లు

గత బుధవారమునాడు సకపామంత్రిగారు విద్యా శాఖా డైరెక్టరులయిన నవాబు మస్రూర్జంగ్ గారి గ్రామోన్నతి పాఠశాలను ౧౦ గంటలకుదయముచేసి నాల్గు గంటలవరకు బరీక్షలుగొని టాస్కురు దొరగారితో కలసి మాటలాడిపోయిరి వారు నిజామాబాదునుండి హైదరాబాదుకు బోవుచుండిరని తెలియుచున్నది. పీని యొటుబులయాన వారిచటికి వచ్చుటవలన రెండుపను లను గూడివచ్చినవని మే మెంచుచున్నాము.

టాస్కురు దొరగారు

వచ్చియుండిన వారములదినములుండిరి. ఇచట వారితోగూడ తెలంగాణా ప్రాంతాధికారియును, మండలాధికారియు సెటిల్మెంటు సూపరింటెండెం టు గారును తరితరులు నుండిరి. ఇచట తమాస్వీలు కచేరిలోని కొన్ని ముఖ్య వ్యవహారముల విచారించి పరీక్షించి ఆ కాలమున ప్రజ లిచ్చుకొనిన మహజ ర్ల నన్నిటిని గ్రహించి ౧వ తేదీని గౌనిపోయిరి ఇచట నుండిన దినములలోనసే నిరోజుల కిలా చెక్కు యద్దాని చారిత్రక ప్రసిద్ధి వాస్తోకించి మాదిరి దగ్గఱనున్న పంజర హైస్కూలును, దాయున్న పల్లె చూచిరి. రామాయం పేటకును చూడ బోయిరి రామాయం పేటలో జాగీరిదారుల భూములకు రాతీరాసూ లిచ్చిన విషయమును విచారించుటకు పోయి రని తెలియుచున్నది. ఇటునుండి మొన్న సోమవార ము బయలు దేరి నిజాం సాగరం ప్రాజెక్టు దర్శింప బోయిరి

మార్పులు

ఇచట నున్న సూపరింటెండెంటు ఇంజినీయరు గారి కచ్చేరి హైదరాబాదునకు మార్పబడినదియు, నా బదులాలో నున్నం కొలువుండగా గారి యొక్క పదము, తమాస్వీలు కచ్చేరియు మార్పబడుననియు, నిద [illegible] టాస్కుర్ దొరగారు వ్రాసినట్లు [illegible]

మా యూరి మున్సిపల్ గారను నమాజ్ రక్షిం గుగారికి భయసాహు, తలాటేలా యేయుబడుట కాని పారిరక నిచటనే యున్నారు.

ప్రస్తుతము సెలవుపైనున్న మాయూరి తాసీల్దా రుగారికిని సిద్ధిపేటకు ట్రాన్సుఫరయి నటుల వద ంతిదొరకటే గలదు.

పుష్ప ప్రదాని

మొన్న గురిసిన వానలకు పగలు నిండిన చెరు వులలోని నీటిపై భాగ మెల్లను వివిధములగు పుష్పరా జచే, బీరకాలా గతయిన గంగాదేవికి గొప్ప పం డుగుల సమయమున సువాసినులచే సమర్పింపబడిన పుష్పార్చన వోలె నలరారు చున్నది. ఈ మనోహర దృ శ్యమింక కొన్ని దినంబులు వరకు జరుగును. పొలాల పర్వము లన్నియు నకలార్థ సంధాయకము లేకదా!

బలవంత బ్రాహ్మణార్థము

టాస్కురు దొరగారును వారి పరివారము నుని చటికి దయచేసి నపుడు జిల్లాప్రక్కల గ్రామ ముల బాటసారులను తెగుడు తెంకరి వారిని విడ్డి యిురమేకొని జీవనము జేసికొను వారల గేదెలను గొ ట్టుకొని పోయి దొరగారి క్యాంపు ప్రాంతముల నుండి ఎవరి దెబ్బలు పాలు మాయూరి కలినవ్వి శాఖావారు సప్లయిచేసిరి. చేయుటయు సబబుకాదే. పేదలయిన వారు కొట్టుకొని పోయిన పశువులకు ఏమి చెక్కుము మాటాడజాలని నోరులేనివారి వెదిరిం చుటయు బలవంతపెట్టుట యనదెంతో అన్యాయమున కు గట్టుబడ వలయుగాని ఏ దెటులనైన నీదినము లలో మాయూర పాడిపెట్టి సన్న గ్రామములపై నాధారపడిన వారికి బచ్చుడి మొఱకుటే గతియయ్యెను.

పురపారిశుద్ధ్యము

మా యూరి లోకల్ఫండు శాఖవారు ప్రతి గృహమునుండియు దప్పక ధర్మపట్టీ, రోషన్పట్టీలను పన్నుకట్టుపట్టీ వసూలు చేయుదురు. ఏల వసూలు జేయుచున్నారో యిచ్చువారికి గాని పుచ్చుకొను వారి కిగాని తెలిసి యున్నటుల గాన్పించదు. వారు వసూ లు జేయుటకు బుట్టినవారియు పీ రిచ్చుటకు బుట్టినవారియు నగునోని యిూరకుంటురు. ఇప్పటికి శాఖవా రు వేర్చిన పనులలో కండు బాగుగ నలవాటు పడిన టుల గాన్పించుచున్నది. ఒకటి గడ్డి దీపించుట రెం డు యిూరిగోడ్డమీద మన్ను పోయించుట. ఈ రెండును ధనకార్యములతే ప్రజలలో శాంతించరతత్వము లేకుండ జేయుటకు గాబోలు పాపము వారేక దీపప్రభను కైన పాలింప లేము. పుణ్యజను లెల్లరుచుటాత్తుత్ర యా గాలియుయని కోసదంగురు గదా! కాని తమా ని మన్నులు పాప పుణ్యము చెలియక జాలరని గ్రహిం చి గ్రామమును బలివి కొందింతురు గాక!


క్షాత్రకాలపు హిందువ్యాధ్యులు

రామాయణ భారతముల కాలమున మనవారు ఎట్టివేషములు వేసికొను చుండిరి? ఏమి భుజించుచుండిరి? వివాహము లెట్లు చేసి కొనుచుండిరి? ఈ సంగతులన్నియు ఈ గ్రం థమున ప్రమాణములతో, మాడపాటి హనుమంతరావుగారి వలన వ్యాఖ్యానముతోను గ వ్రాయబడియున్నవి. వెల బహుళ్లపుస్తకము కాక పోలీ (౧—౫) అణాలు

దేవులపల్లి లక్ష్మణరావు "ఆంధ్రప్రకటనము."

[illegible]

సులోచనములు



మన దేశములకు మొదటి [illegible] తెలుగు కళ్లజోళ్లు [illegible] వాడుచున్నారా? [illegible]

అవి మీ [illegible] [illegible] అట్టి కన్నుల యందెట్టి రోగముండి [illegible] [illegible] ఈ రోగములు [illegible] శాస్త్రోక్త ప్రకారము సులోచనములు [illegible]


రావల్ సులోచనములు కంపెని,
జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

అపూర్వ గ్రంథము! — జీవబ్రహ్మైక్య — తెలుసుకొనరి!

రాజయోగ సారామృతము

ఇది, [illegible] గద్వాల [illegible] జీవబ్రహ్మైక్య వేదాంత రహస్యములు [illegible] శ్రీ [illegible] యోగీశ్వరులవారిచె రచియింపబడినది.

ఇందు, మనోమయము [illegible] జన్మమును తెలిసికొను పద్ధతియు, [illegible] ప్రారబ్ధ [illegible] తెలిసికొను పద్ధతియు, [illegible]



శ్రీ పరమహంస సచ్చిదానంద యోగీశ్వరులు, గద్వాల [illegible] — [illegible] వారి [illegible] గ్రంథమును [illegible] గ్రహించుకొనవలయును సుమా!

జీవబ్రహ్మైక్య రాజయోగ సారామృతము రు. అ. 1040 — పుటలను, [illegible] కలది. [illegible]

The Secret of the Vedanta, Soul & God 1st Part. In English 2-8.

[illegible] ప్రత్యేకము,

శ్రీ సచ్చిదానందర్ కంపెని,
[illegible]



టమాట

[illegible] మొదలగు [illegible], [illegible] గోబిపువ్వు, [illegible] టమాటు యొక్క ఇతర [illegible] [illegible] పుష్ప విత్తనములు మరియు [illegible]

ఎం ఆర్ సీతారామయ్య ఎఫ్ ఆర్ హెచ్ ఎస్ (లండన్)
[illegible]
[illegible] హార్టికల్చరల్ ఇనిస్టిట్యూట్,
[illegible]
౧౩౦ జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు.

కేంద్రసంఘమున దొరకు పుస్తకములు.

నిజాం రాష్ట్రాంధ్రోద్యమ [illegible]	[illegible]	౧౬	[illegible]
నిజాం రాష్ట్రాంధ్రోద్యమ అభివృద్ధి మార్గములు	"	[illegible]	"
నిజాం రాష్ట్రము యొక్క జనసంఖ్య (మర్దుంషుమారి)	"	౧-౨	"
నల్లగొండ జిల్లాలో ఆంధ్రసభలు ౧ భాగము	"	౧౬	"
నల్లగొండ జిల్లాలో ఆంధ్రసభలు ౨ భాగము	"	౧౬	"
విద్యావిషయిక సభయందు [illegible] (ఉర్దూ)	"	౧౬	"

ఈ గ్రంథములు [illegible] రాష్ట్రములోని [illegible] [illegible] వ్రాయుడు.

[illegible]
[illegible]

ఈవ తెలుసుకొనుడు

"ఇలియాస్ కంపెనీ"

[illegible]

[illegible]

[illegible] సికింద్రాబాదు ([illegible])

[illegible]

రెడ్డి మహాశయులకు విజ్ఞప్తి

స్వకుల [illegible]


[illegible]

[illegible]

ప్రభుత్వావసరములు, పూర్తి జేయును.

ప్రపంచమునందన్ని సంస్థలును డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లను వయోగించును. జమైకాలోని కింగ్స్టనునందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియా యందలి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువయే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారియని మీకే తేటపడును. అందఱును ఇతర రకముల బండ్లకన్న డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవనియును, తక్కువ వ్యయమునకే వనియు, ఏల చెప్పెదరు.



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. The Post Offices at Kingston, Jamaica; at Bombay, India, at Capetown South Africa, and several government departments in Australia—to mention only a few.

Deep, heavy channel frames, reinforced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలియగోరువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.

Dodge Brothers Screen Commercial Car	- - -
Dodge Brothers Touring Car	- - - - -
Graham Brothers 1-Ton Chassis	- - - - - - -
Graham Brothers 1½-Ton Chassis	- - - - - - -

Delivered

బొంబాయి సైకలు ఏజెన్సీ

అండు మోటారు లిమిటెడ్.

౧౨, ౧౩, జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు (దక్కన్.)

టెలి గ్రాం—మోటర్ స్ట్రీమ్సు. టెలిఫోను నం ౨౧౫

DODGE. BROTHER'S "COMMERCIAL CARS"

REG No N. 45 REG. No M. 2185

గోలకొండ పత్రిక.
ట్రూప్ బజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరమునకు చందా రు. ౬-౦-౦
అర్ధసంవత్సరమునకు ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౮

STAMP.

Printed and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.